దైనమిక్ జనంవాయిస్ తెలుగు దినపత్రిక
నిజం మా మాట | న్యాయం మా ధ్యేయం | ప్రజల కోసం మా ప్రయాణం

# పరకాల డివిజన్ కమిటీలో శాయంపేటకు ప్రాతినిధ్యం.

## సతీష్‌కుమార్‌కు సంయుక్త కార్యదర్శి.. కార్తీక్‌కు కార్యవర్గ సభ్యుడి బాధ్యతలు

**జనం వాయిస్,శాయంపేట,సెప్టెంబరు 11:**




టీయూడబ్ల్యూజే--ఐజేయూ పరకాల డివిజన్ నూతన కార్యవర్గంలో శాయంపేట మండలానికి చెందిన కొమ్ముల సతీష్‌కుమార్‌ను సంయుక్త కార్యదర్శిగా, బత్తుల కార్తీక్‌ను కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి అధ్యక్షతన, రాష్ట్ర హౌసింగ్ బోర్డు వెల్ఫేర్ కార్యదర్శి వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడేపల్లి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరాం, ప్రెస్‌క్లబ్ కోశాధికారి అమర్ తదితరుల ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్‌కుమార్, కార్యవర్గ సభ్యుడు రంగు శ్రీధర్‌లకు సతీష్‌కుమార్, కార్తీక్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 17 విలీన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

❖ బి విజయ సారధి సిపిఐ జిల్లా కార్యదర్శి

**మహబూబాబాద్, సెప్టెంబర్ 11 (జనం వాయిస్):**
హైదరాబాద్ స్టేట్ భారత్ లో విలీనమైన సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి డిమాండ్ చేశారు. శుక్రవారం డోర్నకల్ మండలంలో పెరుమాళ్ళసంకీస గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్షికోత్సవాలను అరుణ పతాకాన్ని ఎగురవేసి అమరవీరులకు జోహార్లు అర్పించి విజయ సారధి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం భూస్వాములు దొరలు దేశ్ముక్కుల రజాకార్ల దాష్టికాలకు వ్యతిరేకంగా హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేయడం కోసం రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి,ముగ్దదుంమొయినూద్దీన్ గెలుపు మేరకు ఎర్రజెండాలు చేబూనీ పల్లె పల్లెల సాయిధ దళాలై తిరుగుబాటు కావించే 3000 గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాలను రైతులకు పంచి, 4000 మంది ప్రాణాలను బలిపెట్టిన వీరోచిత పోరాటాన్ని మసిపూసి మారేడు కాయలు చేసే విధంగా కమ్యూనిస్టుల సాయిధ పోరాట చరిత్రను వక్రీకరించడాన్ని ప్రజలు ప్రతిఘటించాలని సెప్టెంబర్ 17 విలీన దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి,ఆనాటి వీరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. గ్రామంలో రజాకారులు సజీవ దహనం చేసిన 22 మంది కమ్యూనిస్టు నాయకుల స్మృతి చిహ్నా లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి తురక రమేష్, రామగోని రవి బుర్ర సమ్మయ్య తురక రమేష్, దూది కట్ల సారయ్య, పాపయ్య వెంకటనారాయణ, కలగూర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# అప్రమత్తతే రక్షణ.. విద్యార్థుల భద్రతే పోలీసుల లక్ష్యం

**మహబూబాబాద్, సెప్టెంబర్ 11 (జనం వాయిస్):**
విద్యార్థినీ విద్యార్థుల భద్రత, సైబర్ నేరాల నివారణ, మహిళలు--బాలల రక్షణ, మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన కల్పించేందుకు మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెనుగొండ జడ్‌పీహెచ్ఎస్ హైస్కూల్‌లో షీ టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ... పెనుగొండ జడ్పిహెచ్ఎస్ లో షీ టీం, ఎహెచ్టియు, భరోసా సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలనే అంశాలపై సిబ్బంది వివరించారు.

**షీ టీం సేవలపై అవగాహన**
మహిళలు, బాలికలకు షీ టీం అందించే రక్షణ సేవలు, వేధింపులు లేదా ఇతర సమస్యలు ఎదురైనప్పుడు ఫిర్యాదు చేసే విధానం, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచే విధానం గురించి వివరించారు. సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**
సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు, అనుమానాస్పద లింకులు, ఓటీపీ లు, ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల భద్రతలో భాగంగా గుడ్ టచ్--బ్యాడ్ టచ్పై కూడా అవగాహన కల్పించారు.

**మానవ అక్రమ రవాణాపై ఎహెచ్టియు అవగాహన**
మానవ అక్రమ రవాణా బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎహెచ్టియు సిబ్బంది వివరించారు. తెలియని వ్యక్తులు ఇచ్చే ప్రలోభాలకు లోనుకావద్దని, అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**పోక్సో చట్టంపై భరోసా అవగాహన**
భరోసా కేంద్రం సిబ్బంది మహిళలు, చిన్నారులకు అందించే సేవలు, కేంద్రం విధులు, బాధ్యతలను వివరించారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాలల హక్కులు, బాలల రక్షణకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**అత్యవసర నంబర్లను వినియోగించుకోవాలి**
అత్యవసర పరిస్థితుల్లో షీ టీం -- 8712656935, పోలీస్ అత్యవసర సేవలు -- 112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ -- 1930, మహిళల హెల్ప్‌లైన్ -- 118, చైల్డ్ హెల్ప్‌లైన్ -- 1098 నంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గురునాథరావు, అధ్యాపక సిబ్బంది, 110 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి, సుధారాణి, ప్రియాంక, ఎహెచ్టియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, అరుణ, పార్వతి, భరోసా సిబ్బంది పార్వతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాలి

... పెండింగ్ డీఏలు చెల్లించాలి.. పీఆర్సీ ప్రకటించాలి.
... ఉపాధ్యాయుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి.
... కాలయాపన చేస్తే మరో దశ ఉద్యమం తప్పదు:
టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ.

**మహబూబాబాద్, సెప్టెంబర్ 11 (జనం వాయిస్):**
ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే



అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన క్యాంపెయిన్‌లో భాగంగా శుక్రవారం చిన్నగూడూరు మండలంలోని చిన్నగూడూరు ఉన్నత పాఠశాల, జయ్యారం ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించి వెంటనే చెల్లించాలని, పీఆర్సీని ప్రకటించి ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ద్వారా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారంలో కాలయాపన చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తే ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మరో దశ ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని మురళీకృష్ణ హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను చెల్లించడంతో పాటు పీఆర్సీ ప్రక్రియను ప్రారంభించి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్ధనాచారి, చిన్నగూడూరు మండల అధ్యక్షులు రహ్మాన్, బాధ్యులు రామకృష్ణ, ప్రసాద్తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# “శిథిల భవనం నుంచి ప్రైవేట్ భవనానికి.. అక్కడా అద్దె కష్టాలే...!”

❖ శిథిల భవనం.. ప్రైవేట్ గది.. అద్దె బకాయిలు!.
❖ పత్తిపాక ప్రభుత్వ పాఠశాలకు ఇదేనా విద్యాశాఖ పట్టింపు?.
❖ విద్యార్థుల భద్రత గాలికి.. రెండేళ్లగా అద్దె చెల్లింపులు పెండింగ్.
❖ సొంత భవనం నిర్మించాలని టీపీ జేఏసీ డిమాండ్.

**మహబూబాబాద్, సెప్టెంబర్ 11 (జనం వాయిస్):**
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో ఉన్న పత్తిపాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. శిథిలావస్థకు చేరిన పాత పాఠశాల భవనం.., విద్యార్థుల భద్రత కోసం ప్రైవేట్ భవనానికి తరలింపు.., రెండేళ్లుగా అద్దె బకాయిలు పెండింగ్.., శాశ్వత భవనం కోసం ఎదురుచూపులు.. ఇలా పత్తిపాక ప్రభుత్వ పాఠశాల దుస్థితి విద్యాశాఖ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. పాఠశాల పాత భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు అక్కడ చదువుకోవడం ప్రమాదకరంగా మారింది. పరిస్థితిని గుర్తించిన మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ 2024లో పాఠశాల భవనం ప్రమాదకరంగా ఉందని, విద్యార్థుల భద్రత




దృష్ట్యా భవనాన్ని ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు టీపీ జేఏసీ ప్రతినిధులు తెలిపారు.
ప్రైవేట్ భవనానికి తరలింపు.. రెండేళ్లుగా అద్దె పెండింగ్
మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని పాఠశాలను పత్తిపాకలోని మరో ప్రైవేట్ భవనంలోకి మార్చి నిర్వహిస్తున్నారు. అయితే గత రెండు సంవత్సరాలుగా ఆ భవనానికి అద్దె చెల్లింపులు పెండింగ్‌లో ఉండటంపై టీపీ జేఏసీ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ భవనంలో నిర్వహిస్తున్నప్పుడు సంబంధిత అద్దెను ప్రభుత్వమే చెల్లించాల్సి ఉండగా, బకాయిల కారణంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడటం సమంజసం కాదని కమిటీ పేర్కొంది.

**ప్రభుత్వ పాఠశాలలకు అద్దె కూడా భారమేనా?**
సొంత భవనాలు లేని కారణంగా జిల్లాలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని టీపీ జేఏసీ తెలిపింది. అద్దె బకాయిలు పేరుకుపోవడం వల్ల కొన్ని చోట్ల ఉపాధ్యాయులే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. విద్యాశాఖ అధికారులు పాఠశాలలను సందర్శిస్తున్నప్పటికీ, అద్దె బకాయిల సమస్య పరిష్కారం



కాకపోవడం పట్ల టీపీ జేఏసీ అసంతృప్తి వ్యక్తం చేసింది.

**సొంత భవనం ఎప్పటికి..?**
పత్తిపాక ప్రభుత్వ పాఠశాలకు శాశ్వత పరిష్కారం చూపాలని, శిథిల భవనాన్ని వదిలి ప్రైవేట్ భవనంలో కొనసాగిస్తున్న పరిస్థితికి ముగింపు పలకాలని టీపీ జేఏసీ డిమాండ్ చేసింది. పత్తిపాక పాఠశాల ప్రైవేట్ భవనానికి గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అద్దెను వెంటనే చెల్లించాలని, జిల్లాలో ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అద్దె బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, పత్తిపాక పాఠశాలకు నూతన సొంత భవనం నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది.

**అధికారులకు వినతి..,**
ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాధికారి, మున్సిపల్ కమిషనర్‌లకు టీపీ జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా టీపీ జేఏసీ రాష్ట్ర కో-కన్వీనర్ మైసా శ్రీనివాసులు, జిల్లా కో-కన్వీనర్లు షేక్ జానీ, హెచ్. లింగ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుల సూచనలు.

**సెప్టెంబర్ 11 జన వాయిస్ పాలకుర్తి:**
పాలకుర్తి సర్కిల్ పరిధిలో జరగనున్న గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ఏసీపీ వర్ధన్నపేట,జ× పాలకుర్తి,SI పాలకుర్తి ఆధ్వర్యంలో పాలకుర్తిలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పాలకుర్తి సర్కిల్ పరిధిలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మూడు పోలీస్ స్టేషన్లకు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులు, డీజే ఆపరేటర్లు మరియు శాంతి కమిటీ సభ్యులు హాజరయ్యారు. సుమారు 50 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని సూచించారు.ప్రతి గణేష్ మండపాన్ని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,సంబంధిత అన్ని శాఖల నుంచి



అవసరమైన అనుమతులు ముందుగానే పొందాలని,మండపం వద్ద కనీసం ముగ్గురు నిర్వాహకులు 24 గంటలు అందుబాటులో ఉండాలని,రిజిస్ట్రేషన్ సమయంలోనే నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం వివరాలను నమోదు చేయాలని,గణేష్ ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులకు సహకరించాలని,డీజేలకు అనుమతి లేదని,డీజే నిర్వహణకు సంబంధించి పోలీసుల ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని,మండపాల వద్ద విద్యుత్, అగ్నిప్రమాదాలు, జనసందోహం తదితర అంశాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,ఊరేగింపు మరియు నిమజ్జనం సమయంలో భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,ఎలాంటి మత విద్వేషాలు, రెచ్చగొట్టే నినాదాలు,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడరాదని,గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని,ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ACP వర్ధన్నపేట,సిఐ పాలకుర్తి,ఎస్ఐ పాలకుర్తి,ఎస్ఐ కొడకండ్ల,సిబ్బంది పాల్గొన్నారు.

# బెజగం ఐలయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించిన దావెర అనిల్ కుమార్

**సెప్టెంబర్ 11 జనం వాయిస్ పాలకుర్తి:**



చిన్నమదూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజగం ఐలయ్య మృతిచెందిన విషయం తెలుసుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దావెర అనిల్ కుమార్ గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లారు.లి ఈ సందర్భంగా ఐలయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఐలయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ముసిగుంపుల నరేష్, మాజీ సర్పంచ్ వంగ దశరథ , మండల నాయకులు మొటిక చంద్రశేఖర్, వార్డు సభ్యులు లక్ష్మీనర్సు, రాంపల్లి పరమేష్, అప్పిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అనూష నర్సింగరావు ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్ణాహుతితో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

**సెప్టెంబర్ 11 జనం వాయిస్ పాలకుర్తి:**
పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పూర్ణాహుతితో శ్రావణమాస ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారికి గవ్యాంతపూజలు, విశేషాలంకరణ, శ్రీ సూక్త పూజా విధానము లలితా సహస్రనామ చండీ హవనము, బిల్వార్చన, కుంకుమార్చన, తులసి అర్చన, పరివారదేవత హవనములు, పూర్ణాహుతి, నీరాజనమంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం.లక్ష్మీ ప్రసన్న-విశ్వక్ సేన్ చౌదరి దంపతులు, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం,నాగరాజు, సునీల్, సంతోష్,శ్యాం, ఆలయ సిబ్బంది సరోజన, రాములు, రమేష్ లతో పాటు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు పండ్ల మొక్కలతో అభినందన

❖ పర్యావరణ ప్రేమికుడు పేర్ల గణేష్ ముదిరాజ్ ప్రత్యేక శుభాకాంక్షలు

**కురవి, సెప్టెంబర్ 11 (జనం వాయిస్) :**
ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం కురవి మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ ఎంఈఓ బాలాజీ ఆహ్వానం మేరకు పర్యావరణ ప్రేమికుడు పేర్ల గణేష్ ముదిరాజ్ హాజరై అవార్డులు అందుకున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు పండ్ల మొక్కలను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేర్ల గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. వాతావరణంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వర్షపాతం తగ్గుదలకు అడవులు, చెట్లు తగ్గిపోవడం కూడా ఒక ప్రధాన కారణమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమంలో పండ్ల మొక్కలను బహుకరించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటిన పేర్ల గణేష్ ముదిరాజ్‌ను ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ మంచి కార్యక్రమంలో తనను భాగస్వామిని చేసిన ఎంఈఓ బాలాజీకి పేర్ల గణేష్ ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



PRGI NO: TGTEL/26/A0383
డైనమిక్ జనంవాయిస్ NEWS
తెలుగు దినపత్రిక
నిజం మా మాట | న్యాయం మా ధ్యేయం | ప్రజల కోసం మా ప్రయాణం

# ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యున్నతమైనది

## కంబాలపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రుల ఘన సన్మానం

**మహబూబాబాద్, సెప్టెంబర్ 11 (జనం వాయిస్):** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యున్నతమైనదని ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి మందుల శ్రీరాములు అన్నారు. కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీరాములు మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉపాధ్యాయులను సన్మానించడం వారికి దక్కిన గొప్ప గౌరవమన్నారు. ఇలాంటి అవకాశం కొందరికే లభిస్తుందని, దీనిని ఉపాధ్యాయులు అదృష్టంగా భావించాలని అన్నారు. విద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు అందించిన గౌరవం అభినందనీయమన్నారు.




**ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక విద్యాబోధన**

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు జిల్లాలో విద్యాశాఖను బలోపేతం చేసేందుకు పలు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో ఇంగ్లీష్ ప్రావీణ్యంతో పాటు ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన కొనసాగుతోందన్నారు. జిల్లా ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాసరావు, జేడీ అనసూయ, డీపీఆర్వో రాజేంద్రప్రసాద్, హార్టికల్చర్ అధికారి మరియన్న, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గిరిజ, తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ, కంబాలపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలుగా ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు ఆవునూరి రవి, ఆర్. రాధిక, సీహెచ్. శ్రీజ, కవిత, మమత, శ్రీధర్ రెడ్డి, ఉన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అచ్చ ప్రశాంత్, సందు సురేష్, కారింగుల రాజశేఖర్, లావణ్య, అబ్దుల్ హైమద్, పెద్దమాముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగ పరిరక్షణకు రైతు సంఘం సమరశంఖం

- మానుకోటలో నేడు తెలంగాణ రైతు సంఘం 3వ జిల్లా మహాసభలు.
- రైతు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలం.
- రైతు సమస్యలపై ఉద్యమానికి దశా--దిశ నిర్దేశం.




**మహబూబాబాద్, సెప్టెంబర్ 11 (జనం వాయిస్):** "వ్యవసాయాన్ని కాపాడుకుందాం.. రైతును రక్షించుకుందాం" అనే నినాదంతో తెలంగాణ రైతు సంఘం 3వ జిల్లా మహాసభలను సెప్టెంబర్ 12న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గునగంటి రాజన్న, శెట్టి వెంకన్న తెలిపారు. శుక్రవారం స్థానిక జగన్నాథం భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు నల్లపు సుధాకర్, ఆకుల రాజులతో కలిసి వారు మాట్లాడారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. రైతులకు అందాల్సిన సబ్సిడీలను తగ్గిస్తూ, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతు భరోసా రెండు సీజన్లకు అందకుండా పోయిందని వారు ఆరోపించారు. ధరణి స్థానంలో భూభారతి తీసుకొస్తామని రెండేళ్లుగా చెబుతున్నప్పటికీ రైతుల భూ సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభించడం లేదన్నారు. యూరియా, పత్తి యాప్‌ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న కౌలు రైతుల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో అధికంగా బావులు, బోర్లపై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువలు, వెన్నారం కాలువ ఉన్నప్పటికీ సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాబోయే రోజుల్లో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కరువు సహాయక చర్యలు చేపట్టడంతో పాటు మహబూబాబాద్ జిల్లాకు శాశ్వత సాగునీటి వసతి కల్పించేందుకు రైతు సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్‌లో ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా మహాసభల్లో రైతాంగ సమస్యలపై విస్తృతంగా చర్చించి, భవిష్యత్ రైతు ఉద్యమానికి దశా--దిశను నిర్దేశించనున్నట్లు వెల్లడించారు. ఈ మహాసభలకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ హాజరై ప్రసంగించనున్నట్లు నాయకులు తెలిపారు.

## బీఎస్పీ జెండా అన్ని వర్గాలకు అండగా నిలుస్తుంది

**జనం వాయిస్, మంచిర్యాల, సెప్టెంబర్ 11:** మహనీయుల ఆశయ సాధన, అన్ని వర్గాల హక్కుల పరిరక్షణే బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యమని వరంగల్ జోన్-2 ఇన్‌చార్జి వరికిల్ల మల్లేష్ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆస్పరెంట్ అకాడమీలో బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే, ఛత్రపతి సాహు మహారాజ్, పెరియార్, అంబేద్కర్, కాన్షీరాం తదితరుల స్ఫూర్తితో పార్టీని బలోపేతం చేయాలని మల్లేష్ పిలుపునిచ్చారు. చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల్లో బూత్, సెక్టార్ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా చెన్నూర్ నియోజకవర్గ నూతన ఇన్‌చార్జిగా దుర్గం గంగారంను ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శెట్టి ప్రవళిక, పెట్టం చంద్రశేఖర్, బండారి రాజ్‌కుమార్, సిరివేని రాజేష్, దాగం శ్రీనివాస్, కుంటాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## భూ రికార్డుల నవీకరణలో వేగం పెంచాలి

**పారదర్శకత, ఖచ్చితత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి: అదనపు కలెక్టర్ రాములు.**

**జనం వాయిస్, మంచిర్యాల, సెప్టెంబర్ 11:** జిల్లాలో భూ రికార్డుల నవీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నెన్నెల మండలంలోని చిన్న వెంకటాపూర్, పుప్పాలవానిపేట గ్రామాల్లో చేపడుతున్న భూ రికార్డుల నవీకరణ పనులపై తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, జి.పి.ఓ., సర్వే అధికారులు, మండల సర్వేయర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ల్యాండ్ రిజిస్టర్ పూర్తి చేయడం, కొరిలేషన్ స్టేట్‌మెంట్ తయారీ, ల్యాండ్ పార్సెల్ మ్యాపింగ్ వంటి ప్రక్రియలను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ భూ రికార్డుల్లో ఖచ్చితత్వం, పారదర్శకతను నిర్ధారించాలని ఆదేశించారు. సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ బయన్నగుట్టలో కాలభైరవ స్వామిని దర్శించుకున్న కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి



**జనం వాయిస్.అక్కన్నపేట. సెప్టెంబర్.11** బయన్నగుట్టలో స్వయంభువుగా వెలిసిన శ్రీ కాలభైరవ స్వామిని కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి దివ్య అనుగ్రహంతో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండి, రైతులందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించారు. ఈ పూజ కార్యక్రమం లో అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, హుస్నాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, అక్కన్న పేట మండల ప్రధాన కార్యదర్శి మడక రవికుమార్, తాగరపు లక్ష్మణ్, భూ శంకర్, మురళి మోహన్, సాయి, ప్రశాంత్,బీజేవైఎం మండలఅధ్యక్షులు సాలెంద్ర తిరుపతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలనాలో రైతులకు కరెంటు కష్టాలు

**- అధికారి కాళ్ళు మొక్కి వేడుకున్న రైతులు**



**మరిపెడ సెప్టెంబర్ 11(జనం వాయిస్):** ఆరకోర విద్యుత్ సరఫరాతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట సబ్ స్టేషన్ వద్ద రైతులు ధర్నాకు దిగారు.రైతులకు నన్నయమైన విద్యుత్తును సరాపరచేయాలని తమ ఆవేదనని వ్యక్తం చేశారు.సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఏడిఏ విద్యుత్ అధికారి కాళ్లను రైతులు మొక్కారు.తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి, రైతులకు ప్రజా పాలనలో తీరని అన్యాయం జరుగుతుందని తమ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా తర్వాత అప్పటి తెలంగాణ సాధకుడు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు, సాగునీరు అందజేసి రైతులును ఆదుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన ఉచిత హామీలకు మోసపోయి విద్యుత్ లేక గోసపడుతున్నామన్నారు.ఇప్పటికైనా రైతులకు న్యాయం చేసి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని కోరారు.

# మరిపెడలో ప్రైవేట్ వైద్యం.. పేదల జేబులకు చిల్లు?

**చిన్న ఆరోగ్య సమస్యకే పెద్ద పెద్ద పరీక్షలు.. పలు రకాల మందులు, ఇంజక్షన్లు.**
**అవసరానికి మించి వైద్య ఖర్చులపై రోగుల ఆందోళన.. అధికారుల తనిఖీలు చేపట్టాలని డిమాండ్.**

**మరిపెడ, సెప్టెంబర్ 11 (జనం వాయిస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లలో అందుతున్న వైద్య సేవల తీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. అనారోగ్యంతో



ఆసుపత్రులను ఆశ్రయించే పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా కొందరు వైద్యులు అవసరానికి మించి వైద్య పరీక్షలు, మందులు, ఇంజక్షన్లు సూచిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో సాధారణ ఆరోగ్య సమస్యకు కూడా ఊహించని స్థాయిలో ఖర్చు చేయాల్సి వస్తోందని పలువురు రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చిన్న సమస్యకే పెద్ద పెద్ద పరీక్షలంటూ..**

సాధారణ జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, జలుబు, నీరసం వంటి సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించినప్పుడు కూడా రక్త పరీక్షలు, స్కానింగ్‌లు, ఇతర ల్యాబొరేటరీ పరీక్షలు సూచిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి అవసరమైన పరీక్షలు చేయడం వైద్యపరంగా సహజమే అయినప్పటికీ, ప్రతి చిన్న సమస్యకూ అధిక సంఖ్యలో పరీక్షలు సూచిస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు. రోజువారీ కూలీపై ఆధారపడే కుటుంబాలు, చిరు వ్యాపారులు, తక్కువ ఆదాయ వర్గాల ప్రజలు ఒకసారి ఆసుపత్రికి వెళ్లినప్పుడు కన్సల్టేషన్ ఫీజు, పరీక్షల ఖర్చు, మందులు, ఇంజక్షన్ల పేరుతో బిల్లు పెరిగిపోతోందని వాపోతున్నారు. ఇప్పటికే కుటుంబ ఖర్చులు, పిల్లల చదువులు, ఇతర అవసరాలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో వైద్య ఖర్చులు మరింత ఆందోళన పెడుతున్న ఖర్చులు..

## విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

- ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది: తహసీల్దార్ విజయ
- 6 డీఏలు, పీఆర్సీ వెంటనే ప్రకటించాలి: పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు సతీష్‌రెడ్డి.



**కురవి, అక్టోబర్ 10 (జనం వాయిస్):** కురవి మండల పీఆర్‌టీయూటీఎస్ శాఖ ఆధ్వర్యంలో జడ్పీహెచ్‌ఎస్ కురవి పాఠశాల ప్రాంగణంలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురవి మండలంలో విధులు నిర్వహిస్తున్న 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అవార్డులు అందజేశారు. కార్యక్రమానికి కురవి మండల శాఖ అధ్యక్షులు వెంపటి సీతారాములు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కురవి మండల తహసీల్దార్ విజయ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. విద్యార్థులకు కేవలం విద్యాబోధన చేయడమే కాకుండా వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు మిరియాల సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన 6 డీఏలను వెంటనే విడుదల చేయడంతో పాటు పీఆర్సీని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చాగట్లపూడి శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుతోట శివప్రసాద్, మాజీ అధ్యక్షులు తుడి వెంకటేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, శ్యామలదేవి, దామోదర్, మధుసూదనాచారి, జిల్లా బాధ్యులు దాసరి శేఖర్, దేవేందర్, సునీత తదితరులతో పాటు మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సూధనపల్లి పాఠశాలలో ఉచిత యూనిఫామ్‌ల పంపిణీ

**... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం**



**కురవి, సెప్టెంబర్ 11 (జనం వాయిస్):** కురవి మండలంలోని సూధనపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచిత యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) చిన్నం ప్రదీప్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూధనపల్లి గ్రామ సర్పంచ్ నీలం వెంకన్న హాజరై విద్యార్థులకు యూనిఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫామ్‌లను అందిస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరానికి మొదటి విడతగా సూధనపల్లి పాఠశాలకు ఉచిత యూనిఫామ్‌లు అందినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. అంజద్ పాషా, గాండ్ల బాలరాజు, బి. సరోజ, వి. శుభ, కె. సారంగం, ఏ. ప్రగతి, ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ రేఖ మాధవి, ఆయా నీలం వాసవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎలమశెట్టి ధనమ్మ, కమిటీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనుగోజు పూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన మండల నాయకులు



**కురవి, సెప్టెంబర్ 11 (జనం వాయిస్):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బైరవునిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ అనుగోజు పూర్ణ తండ్రి అనుగోజు కోటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో పలువురు మండల నాయకులు శుక్రవారం ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోటయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో మండల అధ్యక్షులు బాలాగాని శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ, మాజీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, టెంపుల్ చైర్మన్ కోర్ని రవీందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గొల్లపల్లి రజినీకాంత్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కార్యదర్శి నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ, జిల్లా కార్యదర్శి బాధావత్ రాము నాయక్, నేరడ గ్రామ పార్టీ అధ్యక్షులు మాదూరి రఘు తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణహిత మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

**... జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్.**

**మహబూబాబాద్, సెప్టెంబర్ 11 (జనం వాయిస్) :** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణలో మట్టి గణపతి ప్రతిమలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా, రసాయన రహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ , ప్రమాదకర రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల జల వనరులు కలుషితమై పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మట్టి విగ్రహాలనే పూజించి నీటి మూలాలను, పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్లాస్టిక్, రసాయన విగ్రహాల వాడకాన్ని పూర్తిగా నివారించి, పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయి శ్రీజ, డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.